
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 14 జూలై 2025

# నాయకుడిగా కాదు... సేవకుడిగా ఇంటికొచ్చాను

- ప్రజల సాక్షిగా ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునే బాధ్యత మా మీదే.
- మీ ఇంటి తలుపు దగ్గర నిలబడి, మీరు అడిగే ప్రతిప్రశ్నకు సమాధానం చెప్పగల ధైర్యం నాకు ఉంది.
- ప్రజల న్యాయమే నా బాధ్యత... ఇంటింటికీ నడిచి ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం.
- ప్రతి ఇంటి బాధ నాకు తెలుసు... ప్రతి సమస్యకు పరిష్కారం నా బాధ్యత.
- ప్రజల గుండెల్లో పేరుకుపోయిన సమస్యలే ఇప్పుడు నా యజ్ఞం.
- అర్హత ఉన్నవారికి న్యాయం చేయడమే నిజమైన సంక్షేమం.
- పాలనలో పారదర్శకత - కూటమి ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉంది.
- సంపూర్ణ కాలంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు-పవన్ కలయిక... అభివృద్ధికి మార్గం.



ధర్మవరం, జూలై 13 (అనంతప్రభ)

ధర్మవరం ప్రజల గుండెల్లో ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకోవడమే ఈ పాదయాత్రల ఉద్దేశం. ఇల్లులు మంజూరయ్యాయని చెబుతారు - కానీ స్థలం ఎక్కడుందో తెలియదు. పట్టా ఇచ్చారు %-% కానీ దాని స్థితి ఏంటి తెలియదు. ఇలాంటి అనేక సమస్యల్ని ప్రజలు ఎదుర్కొంటున్నారు. నన్ను ఎంచుకున్న ప్రజలకు సమస్యలే పరిష్కారమయ్యే దారిలో తీసుకెళ్తానని ఇదే నా సంకల్పం, అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

ధర్మవరం పట్టణంలోని 21వ, 22వ వార్డుల్లో ఆదివారం మూడవ రోజు నిర్వహించిన అభివృద్ధి పాదయాత్రలో మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. ఈ పాదయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇవాళ చాలా మందిని కలిసాను. ఇల్లు మంజూరైంది అని చెబుతున్నారు. కానీ స్థలం ఎక్కడుందో తెలియదు. పట్టా ఇచ్చారు - కానీ ఎక్కడ ఉందో తెలియదు. ఇది ప్రజలకు మిగిలిపోయిన అస్పష్టత.

ఎందుకు హౌసింగ్ మరియు సచివాల సిబ్బందిని ఆదేశించడం జరిగింది స్థలాలను గుర్తించి, ఎవరు ఏ ఆప్షన్ కింద ఉన్నారో స్పష్టంగా రికార్డు చేయమని చెప్పడం జరిగింది. ఒక్కొక్కరి సమస్య వెనక నిజం తెలుసుకోవడమే పరిష్కారానికి మొదటి అడుగు. పెన్షన్ సమస్యలపై విషయానికొస్తే 75 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, అంగవైకల్యం, ఒంటరి మహిళలు %-% ఇవాళ పింఛన్లు లేవంటున్నారు. కారణం? పార్టీకి చెందిన వారంటూ గత ప్రభుత్వం రాజకీయంగా విడదీసింది. ఇది మానవతా విరుద్ధం. అర్హత ఉన్నవారికి పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. అదే నేను చేస్తున్నాను. అన్యాయంగా తీసేసిన ప్రతి పింఛన్ తిరిగి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాను. ఈ బాధను రాజకీయ పరిగణనలో కాదని నిబద్ధతగా చూస్తున్నాం. మౌలిక సదుపాయాల విషయానికొస్తే ఇవాళ తాగునీటి సమస్యను ప్రతికూలంగా వినిపించాను. అమృత్ పథకంలో గతంలో మంజూరైన ట్యాంకుల నిర్మాణాలు పూర్తికాలేదు. అందుకే డైరెక్ట్ పంపింగ్ చేస్తూ తాత్కాలికంగా నీరు ఇస్తున్నాం. కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదు. త్వరలో ట్యాంక్‌లు పూర్తవుతాయి. అప్పటివరకు నీటి పంపిణీ యథాశక్తి చేస్తాం. ఆ తర్వాత తాగునీటి సమస్య ఎక్కడా ఉండదు - ఇదే మా కృషి. అలాగే చేనేత సమస్యల విషయానికొస్తే ధర్మవరం చేనేతలకు కొత్త శక్తి ఇవ్వాలనే లక్ష్యంతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు కేంద్రం ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి 30 కోట్లు, రాష్ట్రం నుంచి 10 కోట్లు కలిపి మొత్తం 40 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నాం. మార్కెట్ యార్డులో స్థలాన్ని కేటాయించాం. టెండర్లకు సిద్ధంగా ఉన్నాం. ఇది 20 వేల మందికి ఉపాధిని కల్పించడమే కాక, మార్కెటింగ్ వ్యవస్థ కూడా చేనేతల చేతిలోకి వస్తుంది. అలాగే గత ఐదేళ్లలో పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ పాడయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఏరియాల్లో రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకే 87 కిలోమీటర్ల స్టేట్ హైవే అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు పంపించాం. ఇందులో 27 కిలోమీటర్ల బైపాస్ రోడ్ కూడా ఉంది. ఇది ధర్మవరం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. అంతేకాకుండా ఇవాళ ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు %-% ఈ ఒక్క సంవత్సరం కూటమి పాలన చాలా సంతృప్తికరంగా ఉంది అని. వారు ఇప్పటికీ 33,000 కోట్లతో పింఛన్లు, 10,000 కోట్లతో తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీలు, రైతులకు మద్దతు వంటి పథకాలను గుర్తుచేస్తున్నారు. మళ్లీ వీటిని అమలు చేయగలిగిన నాయకత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపంలో, పవన్ కళ్యాణ్ గారి రూపంలో ఉందని విశ్వాసంతో ఉన్నారు. ఇది మాకు బాధ్యతను మరింత పెంచుతోంది. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై ప్రశంసలతో మాట్లాడుతూ ు ఇవాళ దేశం మూడోసారి నరేంద్ర మోడీ గారిని ప్రధానిగా ఎన్నుకుంది. ఇది యాదృచ్ఛికం కాదు. ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనం. విశ్వనాయకుడిగా ఆయన ప్రపంచానికి నూతన భారతాన్ని చూపిస్తున్నారు. మన రాష్ట్రంలోనూ అదే రీతిగా ప్రజల ఆశలకి తగిన నాయకత్వం అందించేందుకు మేమంతా కృషి చేస్తాం. ఇది ఎలాంటి రాజకీయ విమర్శలకో, వయస్సు మీద కామెంట్లకో స్పందన కాదు. ఇది నిబద్ధతతో నడిపే శ్రమకు ప్రతిఫలం. పాదయాత్రలో ప్రజల నుంచి వందలాది వినతులు స్వీకరించిన మంత్రి గారు, వెంటనే వాటిని అధికారులకు అప్పగించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల బాధనే నా బాధ. వారి ఆశలే నా లక్ష్యం. నేను మాట ఇచ్చిన దానిని కచ్చితంగా నెరవేర్చే వరకు నడుస్తాను, వింటాను, పోరాడుతాను, అంటూ మంత్రి ధర్మవరం ప్రజల హృదయాలను స్పృశించేలా భరోసా ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో ఈ పాదయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, టిడిపి పటన అధ్యక్షులు బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, సుధాకర్, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యామ, రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, ఎన్డీఏ కూటమి నాయకులు ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, ఓబులేష్, పోతుకుంట రాజు, కేసగాళ్ల శ్రీనివాసులు, రాజారెడ్డి, డిష్ రాజు, ఎన్డీఏ కూటమి మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జయపురం లో ప్రశాంతంగా జలదికి తరలిన పీర్ల స్వాములు





- అంగరంగ వైభవంగా నిర్వహించిన మొహరం వేడుక
- మరి వచ్చే ఏడాది వరకు పీర్ల దేవుళ్ళ ఆశీస్సులు అందరి పైన ఉండేలా మొక్కుకున్న భక్తులు
- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా
- గట్టి పోలీస్ బందోబస్తు



కూడేరు, జూలై 13 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఆదివారం రోజున మొహరం పండుగ హిందూ, ముస్లింలు సోదర భావంతో ఒకరికి ఒకరు కలిసి మెలిసి భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తజన సందోహంతో పురవీధుల గుండా తప్పట్లు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా మొహరం వేడుక నిర్వహించారు. ఈ మొహరం వేడుక ఆదివారం రోజుకి చివరి రోజు కావడంతో పీర్ల సా-్వముల దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి మరియు ఇరుగు పొరుగు గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పీర్ల స్వాములను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా పీర్ల దేవుళ్ళు ఆశీస్సులు భక్తులందరి పైన ఉండాలని పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్లీ వచ్చే ఏడాది వరకు పీర్ల స్వాముల ఆశీస్సులు భక్తులందరి పైన ఉండేలా చల్లగా చూడాలని పీర్ల దేవుళ్లకు మొక్కుకున్నారు. మొహరం పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధల నడుమ పెద్ద ఎత్తున ఊరేగింపుతో పీర్ల స్వాములు ప్రశాంతంగా జలధికి తరలించారు. జలిదికి తరలిస్తున్న సమయంలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గట్టి పోలీస్ బందోబస్తుతో పర్యవేక్షణ మధ్య పీర్ల దేవుళ్లను ప్రశాంతంగా జలదికి తరలించారు.

## టీచర్ జయప్రసాద్ పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం





యాడికి ,జూలై 13 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సీఎస్ఐ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శ్రీ బుద్దా జయ ప్రసాద్ గత నెల 30వ తేదీన పదవీ విరమణ పొందారు. ఆదివారం యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు జె ఎం ఫంక్షన్ హాల్ నందు టీచర్ జయ ప్రసాద్ పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమములో పలువురు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కాశప్ప, సి ఎస్ ఐ చర్చి పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడూతు 1996 లో ఉపాధ్యాయ వృత్తిని పొందిన జయ ప్రసాద్ యాడికి మండల కేంద్రంలోని సిఎస్ఐ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో 29 సంవత్సరాల పాటు ఇదే పాఠశాలలో విధులు నిర్వహించారని, విధి నిర్వహణలో ఉపాధ్యాయునిగా సీఎస్ఐ చర్చి పెద్దలకు, ప్రభుత్వ విద్యాధికారులకు విధేయునిగా ఉంటూ తమ పా-ఠశాల విద్యార్థులకు తన బోధన ద్వారా మంచి విద్యాబుద్ధులు నేర్పించారని, అతని కృషివల్లే వారి వద్ద నేర్చుకున్న కొంతమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండటమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడు సుందర్ రావు మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు దైవం పూజ్యులుగా, సమాజ హితం బాధ్యతగా, తోటి వారందరూ హితులు స్నేహితులు సన్నిహితులుగా భావించి నవభారత నిర్మాణానికి పునాది వేసే ఉపాధ్యాయుడిగా, అందరికీ ఆదర్శప్రాయుడుగా అందరివాడుగా పేరొందిన శ్రీ జయ ప్రసాద్ పదవీ విరమణ అనంతరం తన శేష జీవితాన్ని ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. విశ్రాంత ఉపాధ్యాయురాలు శ్రీమతి చౌడమ్మ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అంకితభావంతో పనిచేసిన జయ ప్రసాద్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని, గతంలో ఉపాధ్యాయ సమావేశాలలో జయప్రసాద్ మరియు సుందర రావు తమ గాత్రంతో విద్యకు సంబంధించిన పాటలను తమ కవిత్వము మరియు జానపద గేయాల రూపంలో విద్యార్థులను విద్య పట్ల మక్కువ చూపేటట్లు చేసేవారని తెలిపారు. ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో గత 20 సంవత్సరాల క్రితం నుండి రిటైర్ అయిన ఉపాధ్యాయులు, ప్రస్తుతం రిటైర్ అయిన మరియు పని చేస-్తున్న ఉపాధ్యాయులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం వచ్చిన అతిథులందరూ టీచర్ జయప్రసాద్ దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జయప్రసాద్ మాట్లాడుతూ నేను ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటి నుండి నా విధి నిర్వహణలో నాకు సహకరించిన చర్చి పెద్దలకు, అధికారులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, అధికారులు, చర్చి పెద్దలు, గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు


## ధర్మవరంలో ఎబిసి కేంద్రాన్ని సందర్శించిన మంత్రి సత్యకుమార్



ధర్మవరం, జూలై 13 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు తన నిరంతర పాదయా-త్రల్లో భాగంగా ధర్మవరం పట్టణంలోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత, పౌర పరిశుభ్రతతోపాటు జంతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం గల నిబద్ధతను పునరుద్ఘాటించిన ఈ సందర్శనలో, మంత్రి గారు అక్కడి మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, స్టెరిలైజేషన్ విధానాలపై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ధర్మవరం పట్టణంలో సుమారు 3 వేల వీధి కుక్కలు ఉన్నట్లు అంచనా వేయబడిన నేపథ్యంలో, వీరి వల్ల పిల్లలు, వృద్ధులు తదితర పౌరులు ఎదుర్కొంటున్న ప్రమాదాలను గమనించిన మంత్రి, వీధి కుక్కల జనాభా నియంత్రణను అత్యవసరంగా, క్రమబద్ధంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ ప్రక్రియలను వేగవంతం చేయడంతోపాటు, భారత జంతు సంక్షేమ బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడంలో మానవీయ-ంతతో కూడిన, శాస్త్రీయంగా ఆదారపడి ఉండే విధానాలే ప్రయోజనకరమని మంత్రి అభిప్రాయపడ్డారు. జంతువుల సంక్షేమాన్ని క్షీణతకు గురిచేయకుండా, ప్రజల భద్రతకు ముప్పుగా మారే పరిస్థితులను నిర్మూలించేందుకు మునిసిపల్ అధికారులు ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ - జంతు సంక్షేమం మరియు ప్రజా భద్రత ఒకే సారిగా ముందుకు సాగాలి. వీధి కుక్కల నియంత్రణలో మేము మానవీయంగా, జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తాం. వ్యాక్సినేషన్ డ్రైవ్‌లను మరింత వేగంగా నిర్వహించడంతోపాటు, క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని తెలిపారు. ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రంగా, భద్రంగా ఉంచే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సెంటర్ల పాత్రను మరింత బలోపేతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రజల నుండి లభిస్తున్న స్పందన ప్రభుత్వానికి దిశానిర్దేశంగా మారుతోందని, ప్రజా అవసరాలపై స్పందించే పాలన అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ డి.ఈ ప్రకాష్, రూరల్ అధ్యక్షులు చంద్ర, శాంసన్, భాస్కర్, పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంధ్య రవలి కార్యక్రమం ముఖ్య అతిధిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ



అనంతపురం, జూలై 13 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం నందు శ్రీ నృత్యం కళా నిలయం, శ్రీమతి సంధ్య మూర్తి గారి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు షీల్డ్ అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో నవగ్రహాల వల్ల మనకు కలిగినటువంటి ప్రయోజనాలు విద్యార్థులు నృత్యం ద్వారా అద్భుతంగా నిర్వహించారు, శ్రీమతి సంధ్య గారి శిష్యురాల బృందం వివిధ రకాల శ్రీ దుర్గా అమ్మవారి, శివపార్వతుల నృత్యాలు చాలా అద్భుతంగా ఉందని ఎంపి గారు తెలియజేశారు. ఈరోజుల్లో గత ప్రాచీన కళలు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాలని, భారతదేశ%శీ% చరిత్ర, కలలకు ప్రసిద్ధి అని, ప్రతి పా-ఠశాలలో కలలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.

శ్రీమతి సంధ్యా మూర్తి గారు అనంతపురం జిల్లాలో అనేకమంది శిష్యులను భరతనాట్యం మరియు కూచిపూడి వంటి అనేక నృత్య కార్యక్రమాలను చాలా అద్భుతంగా నిర్వహిస్తుందని, కళాకారులను తీర్చిదిద్దడంలో తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని, అనేక బృందాలను త-యారుచేసి అనేక ప్రాంతాల్లో ప్రదర్శన నిర్వహించారని, కలలకు వారు ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అనంతపురం ఎంపీ గారు కళాకారుల ప్రోత్సహించాలని పదివేల రూపాయలు నగదును అందజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సుధాకర్ బాబు , డాక్టర్ బాలకుమారి( గైనకాలజీ), శ్రీ శ్రీనివాస రావు , మాజీ మేయర్ శ్రీమతి స్వరూప , సంధ్య కుమారి తనయుడు శ్రీ నందకుమార్ , ప్రసాద్ , రమేష్ , విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అనేకమంది నృత్య కళాకారులు పాల్గొన్నారు

AP 4PG 14 07 2025 MONDAY qxp_Layout 1 14-07-2025 05:17 AM Page 2



## వైసీపీ కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల, జూలై 13 (అనంత ప్రభ)
నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ నాయకుడు, ఎస్సీ కాలనీకి చెందిన బొందలవాడ నారాయణ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నారు.
వారికి ఆర్థిక సహాయంగా రూ. 20,000ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,%ౘ%వైయ-స్సార్సీపీ ఎన్నారై గ్లోబల్ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు. ఈ సహాయాన్ని నారాయణ కుమారుడు మహేష్‌కు అనంతపురంలోని ఆలూరు సాంబశివారెడ్డి నివాసంలో అందజేశారు

## శింగనమల మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



శింగనమల, జూలై 13 (అనంత ప్రభ)
శింగనమల మండలంలోని నాయనవారిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తెలుపుతూ ఇంటింటికీ కర పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను రూ. 7,000 లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . అలాగే పింఛన్ ను పెంచి, పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు అండగా నిలిచారు."సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజాప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఎంతో సంతోషానిచ్చింది. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం గురించి వివరించడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్ర గతిని మార్చే అభివృద్ధి ప్రణాళికలను కూడా వివరించడం జరిగింది.

## ఘనంగా పదవీ విరమణ



తాడిపత్రి, జూలై 13 (అనంత ప్రభ))
ఘనంగా పదవీ విరమణ, అనంత ప్రభ, 13/7/2025. ఆదివారం, యాడికి మండలం లో ప్రధాన ఉపాధ్యాయుడు, గౌరవనీయులు, బుడ్డా జయప్రసాదరావు, పదవీ విరమణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆయన స్ఫూర్తిని, ఆయన సేవలను, కొనియాడుతూ, కొందరు ఉపాధ్యాయులు ఆయన సేవ అంకితభావంతో, సహన హృదయంతో, నిరాడంబరుడుగా, మంచితనానికి మారుపేరుగా, 29 సంవత్సరాల పాటు తన సేవలను అందించడం జరిగినది అని ఉపాధ్యాయులు మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాసెప్ప గారు, మిగతా హై స్కూల్ టీచర్లు మండల కేంద్రంలో పనిచేసిన ,%జు% శ్రీనివాసులు, నాగేంద్ర, రవి మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి.. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన పోలీసులు.

పుట్టపర్తి, జూలై 13 (అనంత ప్రభ))
జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఈరోజు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.
సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.
చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అటువంటి వాటికి స్వస్తి పలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న టిడిపి నాయకులు



యాడికి ,జూలై 13 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, 84 వ బూత్ కన్వీనర్ నంద్యాల రామాంజనేయులు, కోకన్వీనర్ నంద్యాల రంగస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత-్వము ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదని, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యంగా యాడికి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేస్తున్నారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ చౌదరి, కూనా వెంకటస్వామి, వంకం నాగరాజు, బాలము శ్రీనివాసులు, సుభాన్, దేరంగుల నాగ శేఖర్, మధు రాజు, మహమ్మద్ రఫీక్, పచ్చ నారాయణస్వామి, ఉడుముల నాగేంద్ర, సూరే రామకృష్ణ, కాయపాటి చంద్రమోహన్, ఆదినారాయణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కళ్యాణదుర్గం నివాసి మహిళాను కాపాడిన వంశీ ప్రైవేట్ హాస్పిటల్.డాక్టర్.విజయ్ పాల్ రెడ్డి



అనంతపురం, జూలై 13 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం, నివసించే జయమ్మ అనే( 43) ఏళ్ల మహిళ గన్నేరు ఆకులు, జిల్లేడు ఆకులు అన్నీ కలిపి పేస్ట్ లాగా చేసుకొని నీటిలో కలుపుకొని తాగి తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. బుధవారం ఉదయం10:00 గంటల సమ-యంలో తన ఇంట్లో తాగారు. వాంతులు, వాసన పసిగట్టి ఇంట్లో ఉన్నవారు పేషంట్ ని అనంతపురంలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్ళడం జరిగింది. అక్కడ గుండె నెమ్మదిగా కొట్టుకుంటుంది, కష్టం అని చెప్పారు. తర్వాత విపరీతమైన కడుపులో మంట, వాంతులు, చెమటలు పట్టడం, కొద్దిగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, నీరసం, సంబంధం లేని మాట వంటి తీవ్ర లక్షణాలు కనిపించాయి. తీవ్ర పరిస్థితుల్లో ఆ మహిళలను కుటుంబసభ్యులు హుటాహుటిన అనంతపురంలో అరవింద్ నగర్ మొదటి క్రాస్ లో ఉన్న వంశీ హాస్పిటల్ కు తరలించారు. హాస్పిటల్‌లో పురుగుల మందు విష ప్రమాదాల చికిత్సలో ప్రావీణ్యం కలిగిన డాక్టర్ యం. విజయ్ పాల్ రెడ్డి జయమ్మ ని పరిశీలించి, ఆ మహిళలను అత్యవసర చికిత్స విభాగంలో చేర్పించారు. వెంటనే చికిత్స ప్రారంభించారు, ఆక్సిజన్ అందించారు. ఈ ప్రక్రియలో హాస్పిటల్ నర్సింగ్ సిబ్బంది అనువైన సేవలందించారు. కొన్ని రోజుల పాటు నిరంతరంగా చికిత్స అందించడంతో జయమ్మ పూర్తిగా కోలుకొని ఆరోగ్యవంతురాలిగా డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా సమర్థవంతమైన కార్పొరేట్ వైద్యసేవలు అనంతపురంలోనే అందించినందుకు కుటుంబ సభ్యులు డాక్టర్ విజయ్ పాల్ రెడ్డి మరియు వంశీ హాస్పిటల్ యాజమాన్యం, నర్సింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ సభ్యురాలిని కాపాడినందుకు డాక్టర్ విజయ్ పాల్ రెడ్డిని ప్రశంసించారు. "మా కుటుంబానికి కొత్త ఆశ నిచ్చిన వైద్యుల సేవలను ఎప్పటికీ మర్చిపోలేం"అని వారు తెలిపారు

## జిల్లాలోని అన్నిగురుకులాలు, హాస్టళ్ళలో మౌలిక సదుపాయాలు కల్పించాలి హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్



ఉరవకొండ, జూలై 13 (అనంత ప్రభ)
జిల్లా లోని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని హరిత రాష్ట్ర దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు మోహన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఉరవకొండపట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, హాస్టల్ ఆవర-ణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ గురుకుల పాఠశాలకు, మరియు హాస్టల్ కు మౌలిక సదు-పాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందు పడుతున్నారు గదులు, ప్రహరీ గోడ, డైనింగ్ హాల్, నీటి సౌకర్యాలు సరిగ్గా లేవు స్నానపుగదులు, మరుగు దొడ్లు సరిగ్గా లేవు ప్రహరీ గోడ్డ లేక పోవడంతో లో పలికి పందులు, ఆవులు, కుక్కలు, లోపలికి వస్తున్నాయని విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని హాస్టల్ వార్డెన్ కు రెండు హాస్టల్స్ ఇన్ చార్జి ఇవ్వడం వల్ల పర్యవేక్షణ సరిగ్గా లేదని మెను ప్రకారం వంటలు అందదంచడం లేదని ప్రిన్సిపాల్ పోస్టులను ఖాళీగా ఉన్న హాస్టల్స్ వెంటనే నియమించాలని అలాగే హాస్టల్ వార్డన్లు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో భాస్కర్ చంటి బాబు ధరణి కుమార్ గోపి మణికంఠ రమణ రాజశేఖర్ రెడ్డి గంగాధర్ శ్రీనివాస్ పాల్లోన్నారు,

## ప్రజారోగ్యం పై ఎమ్ ఎల్ సీ శివ రామి రెడ్డి ప్రత్యేక చొరవ

- యాథేచ్ఛగా నేత్ర శిబిరాలు ఏర్పాటు.
- సేవకు ప్రతి రూపం ఎల్. ఎల్. సీ. శివరామ్
- సర్వేంద్రి యానామ్ నాయనం ప్రధానం.



ఉరవకొండ, జూలై 13 (అనంత ప్రభ))
ఆయన సేవకు ప్రతి రూపం.సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అనే ఆర్యోక్తిని ఆయన నిజం చేస్తున్నారు.వరుసనేత్ర శిబిరాలుఏర్పాటు చేస్తూ ప్రజాభిమానం చూరగొంటున్నారు.
విడపనకల్ మండలం పాల్తూరులో సోమవారం ఉచిత నేత్ర శిభిరం ఎమ్ ఎల్ సీ శివరామరెడ్డి ఆధ్వర్యంలోఏర్పాటు చేసినట్లు వై. యస్.ఆర్సీ పీ సీనియర్ నాయకులు, శివరామి రెడ్డి వీరాభిమాని మాలింగ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ సుశీల నేత్రాలయ,సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మాలింగ తెలిపారు.
పాల్తూరు గ్రామ సచివాలయం లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు డా"ఎన్టీఆర్ వైద్య సేవ. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేస్తారన్నారు.
కంటి ఆ ఆపరేషన్ కు ఎంపికైన వారిని క్యాంపు రోజు హాస్పిటల్ కు తీసుకో వెళ్లుతారు. ఈ నేత్ర శిభిరాన్ని చుట్టు పక్కన ప్రజలు సైతం వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు.
కంటి పరీక్ష కొరకు వచ్చే పేషెంట్లు తప్పనిసరిగా ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు తీసుకొని రావలెను. ఆపరేషన్ కు వచ్చే పేషెంట్ ఒక జత బట్టలు ఒక బెడ్ షీట్ తీసుకు రావలెనని మాలింగ తెలిపారు.
ఎమ్ ఎల్ సీ శివరామి రెడ్డి ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి తరచూ వైద్య సేవల్లో తరిస్తున్నారు

## సింహగిరి కుటుంబ సభ్యుడు డ్రైవర్ రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సింహగిరి యూనియన్,,,,,,



మడకశిర, జూలై 13 (అనంత ప్రభ)
ఫోర్ వీల్ డ్రైవర్స్ అండ్ ఓనర్ అసోసియేషన్ గ్రూప్ సభ్యులందరికీ నమస్కారం.. మన గ్రూపులోని సాటి మెంబర్ అయిన డ్రైవర్. రమేష్ 15 రోజుల కిందట మరణించడం జరిగింది. కావున అది మన గ్రూపులో ఇట్లా చనిపోయిన మెసేజ్ పెట్టినాము. మెసేజ్ పెట్టినందుకు డ్రైవర్లు. ఓనర్లు. జక్కాగా స్పందించి అతనికి ఆర్థిక సాయం చేసినందుకు అందరు కూడా హృదయపూర్వక ధన్యవాదములు. అతని కుటుంబ సభ్యులకు ఈరోజు. గౌడ. హనుమంతే గౌడ.. నాగేంద్ర. నంద. నెమలిగుట్ట నరసింహులు. హాస్పిటల్ డెడ్ బాడీ కింగ్ నవీను. వెళ్లి అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి. 7500 సహాయం చేయడం జరిగింది. కావున మన గ్రూప్ లోన్ సభ్యులు అందరూ కూడా ఇక ముందు ముందు కూడా ఇలాగే లిఫ్ట్ చేసి తమ వంతుగా సహాయం చేసి. మన యూనియన్ ముందు తీసుకురావడానికి అందరు కూడా సహాయ సహకారం అందించాలని. కోరుచున్నాము. ఇట్లు. ఫోర్ వీల్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ మడకశిర.

## పీర్ల పండగ సందర్భంగా దాడి.. నలుగురికి గాయాలు..



పుట్టపర్తి, జూలై 13 (అనంత ప్రభ))
మండలం సిద్దరాంపురం గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా జరిగిన చిన్నపాటి ఘర్షణ నలుగురు గాయాల పాలు కావడానికి కారణమైంది. బుక్కపట్నం ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి పీర్ల పండుగ సందర్భంగా సిద్ధారాపురంలో య-ువకులు అగ్నిగుండం వద్ద అలావు తొక్కారు. ఇందులో కొందరి య-ువకుల మధ్య చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకుంది. ఈ స్వల్ప ఘర్షణ చిలికి చిలికి గాలివానగా మారి ఆదివారం ఉదయం సిద్ధారాపురం గ్రామానికి చెందిన పల్ల గొర్ల ఆంజనేయులు, చందు, నాగలక్ష్మి, రఘు, చిన్న, పవన్ కుమార్ కలిసి గ్రామ సమీపంలోని కసభ తండాలో నివసిస్తున్న తరుణ్ నాయక్, సాలి భాయ్, వెంకట్ నారాయణ నాయక్, శిరీష భాయ్ పై దాడి చేసి గాయపరిచారు. తరుణ్ నాయక్ ఫిర్యాదు మేరకు బుక్కపట్నం ఎస్సై కృష్ణమూర్తి బాధితులను పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

## కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

పుట్టపర్తి, జూలై 13 (అనంత ప్రభ))
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.
అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు.
(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునులి.
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.
అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు
ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.


## అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో సోషల్ మీడియా కార్యకర్తల

అనంతపురం, జూలై 13 (అనంత ప్రభ)
ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.. హాజరైన సోషల్ మీడియా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, జెడ్పీటీసీ సభ్యుడు నీలం భాస్కర్, ఇంటెలెక్చువల్ ఫోరం తానీషా, కల్చరల్ విభాగం నగర అధ్యక్షుడు కేశవరెడ్డి తదితరులు
సోషల్ మీడియా కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన నాయకులు
ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'కు సంబంధించి పోస్టర్లు ఆవిష్కరణ
అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :
ప్రపంచమంతా డిజిటల్ యుగంలో ముందుకెళ్తోంది. మన అభిప్రాయాలను ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పడంలో సోషల్ మీడియా వేదికగా మారిపోయింది.
వైఎస్ఆర్‌సీపీకి బలం సోషల్ మీడియా
2014లో ఓడిపోయాక పార్టీ ఉండదని అంతా అన్నారు. వైఎస్ జగన్‌ను వేధించారు. అయినా పార్టీ బలంగా నిలబడిందంటే కార్యకర్తలే కారణం.
వైసీపీకి 30 అనుబంధ విభాగాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా విభాగంను ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని పూర్తి చేశాం.
గతంలో వైఎస్ జగన్‌ను వ్యక్తిగతంగా విమర్శిస్తే వైసీపీ సోషల్ మీడియా ద్వారా సమర్థవంతంగా తిప్పికొట్టాం.
2024లో మనం ఓడిపోయాం. 11 సీట్లు వచ్చింది వాస్తవం.. కూటమిలో బీజేపీ, జనసేన, టీడీపీ కలిస్తే వాళ్లకు 58 శాతం ఓట్లు వచ్చాయి. మనం సింగిల్‌గా పోటీ చేస్తే 42 శాతం ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి మనం ఎంత బలంగా ఉన్నామో అర్థం చేసుకోండి.
ప్రజాస్వామ్యంలో గెలుపు,ఓటములు సహజం. ఎవరూ నిరుత్సాహపడొద్దు.
సోషల్ మీడియాలో సృజనాత్మక పోస్టులు చేయండి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతుల్ని చేయాలి.
మన పార్టీకి ఉన్న ఒకే ఒక ఆయుధం సోషల్ మీడియా.
ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కంటే వేగంగా జనంలోకి వెళ్లేది సోషల్ మీడియా. మీరంతా సమర్థవంతంగా పనిచేయండి.
పని చేయడం మీ వంతు.. మీకు అండగా ఉండడం పార్టీ వంతు. ప్రతి ఒక్కరికీ భవిష్యత్‌లో న్యాయం చేస్తాం.
కూటమి అధికారంలోకి వచ్చి 13 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు.
వైసీపీ పాలనలో ఏకంగా రూ. 2.80 లక్షల కోట్లు రాజకీయాలకు అతీతంగా పేదలకు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది.
రాష్ట్రంలో మెజార్టీ మీడియా చంద్రబాబు చేతుల్లోనే ఉంది. ఇలాంటి త-రుణంలో మనం బలంగా ప్రజల వాణిని వినిపించాలి. అధికార పార్టీకి ధీటుగా జవాబు చెప్పాలి.



సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకుందాం. మళ్లీ జగన్‌ను సీఎంగా చేసుకుందాం.
కూటమి వచ్చాక రైతుల పరిస్థితి దారుణం.. గతంలో మనం ఉచిత ఇన్సూరెన్స్ తెచ్చాం. కానీ నేడు ఆ పరిస్థితి లేదు.
సూపర్ సిక్స్ హామీలతో చంద్రబాబు ప్రజలను నమ్మించారు. అధికారంలోకి వచ్చాక నట్టేట ముంచారు.
జగన్ కంటే ఎక్కువ సంక్షేమాన్ని అందిస్తామన్నారు. సంపద సృష్టిస్తామన్నారు. కానీ ఒక్కటైనా చేశారా?
ఏడాదిగా ప్రజలకు కూటమి ప్రభుత్వం రూ. 81 వేల కోట్లు బాకీ పడింది.
అమ్మ ఒడి పథకం వచ్చిందంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం వల్లే
అర్హత ఉండి ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయండి.
కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సోషల్ మీడియా కార్యకర్తల మీదే మొదట కేసులు పెట్టింది. అందుకే వైఎస్ జగన్ ప్రత్యేకంగా లీగల్ టీంలు, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు.
మీరంతా ధైర్యంగా ఉండండి.. ఎవరూ అధైర్య పడొద్దు. ఏ సమస్య ఉన్నా మీ నియోజకవర్గాల సమన్వయకర్తల దృష్టికి తీసుకెళ్లండి.
ఎలా పడితే అలా కేసులు పెట్టొద్దని హైకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ విషయం అందరూ గుర్తించండి.
మనమంతా నైతిక విలువలతో వెళ్దాం. అసభ్య పోస్టింగ్స్ పెట్టొద్దు.
అనంతపురంలో రూ. 118 కోట్లు తెచ్చామని ప్రజాప్రతినిధులు అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్తగా తెచ్చిన పనులకు సంబంధించి జీవోలు, ఆర్డర్లు చూపించమంటే కళ్లు కనపడలేదా? అని విమర్శిస్తున్నారు.
వాళ్లకు అధికారం నెత్తికెక్కింది. అందరూ కాదు గానీ, కొంత మంది ఎమ్మెల్యేలకు ఫ్రస్టేషన్ వస్తోంది.
వైఎస్ జగన్ బయటకు వస్తుంటే జనం బ్రహ్మరథం పడుతున్నారు. దీన్ని చూసి అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.
గతంలో మనం చేసిన మంచిని మరోసారి ప్రజలకు గుర్తు చేయండి.
కూటమి ప్రభుత్వంలో రాయలసీమకు అన్యాయం జరుగుతోంది. హంద్రీనీవాను వెడల్పు చేయమంటే అవాకులు, చవాకులు పేలుతున్నారు.
రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నాం. మీరంతా భాగస్వాములై ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి.
బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ "క్యూ ఆర్ కోడ్"కు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయండి. ప్రజలకు అవగాహన కల్పించండి

# డయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

డయాబెటిస్ ఉంటే...

మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా డయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %సూ%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉండటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

# వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హెూమ్ రెమిడీస్‌చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉండటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గు తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ

దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి

అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హెూమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు

తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



# తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..

ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..

పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 – 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..

దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 – 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..

కలబందలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

# ఆరుబయట నిద్రపోతే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? డోన్ట్ మిస్!

ఆరు బయట నిద్రపోవడం చాలామందికి ఇష్టం. ఎంత మంచి జ్ఞాపకమో అంటూ ఫ్లాష్ బ్యాక్ కి వెళ్లిపోతారు కూడా. అప్పట్లో వేసవి అని కథలుగా చెప్పే నడివయస్కులు మీకూ తెలిసే ఉంటారు. ఇప్పుడంటే అంతా ఏసి రూములకు అలవాటయ్యారు. కానీ ఇది వరకు వేసవి వచ్చిందంటే అందరూ ఆరుబయటో, డాబామీదో పడుకునేవారు. నీలాకాశం చూస్తూ నిద్రపోయే అదృష్టం ఈ జెనరేషన్ జనాలకు లేదు మరి. అప్పుడు ఉక్కపోత భరించలేక ఆరుబయట పడుకునే వారు. కానీ అదే ఆరోగ్యానికి మంచిదని కొత్తగా అధ్యయనాలు జరిపి రుజువులు చూపుతున్నారు శాస్త్రవేత్తలు.

ఏ సంఘటన బాధించి డిప్రెషన్ వచ్చేసినా కాసేపలా బయట పడుకుని ఆకాశం వంక చూడమని చెబుతున్నారు మానసిక నిపుణులు. అలా ఆరుబయట గడపడం మనసుకు ఉల్లాసం, శరీరానికి ఆరోగ్యం ఇస్తుందట. ఈ అపార్టుమెంటుల్లో ఆరు బయటకెక్కడికి వెళ్లేదీ అనకండి. సరదాగా అప్పుడప్పుడు కాంపింగులకైనా వెళ్లాలని సలహా ఇస్తున్నారు ఎక్స్ పర్ట్స్.

ఆరుబయట నిద్రపోతే సర్కాడియన్ రిథమ్ సమయం రెండు గంటలు వెనక్కి వెళ్లిందని ఈ మధ్యే జరిపిన ఒక అధ్యయనం ద్వారా నిరూపితమైందట. అంటే మీరు రెండు గంటల ముందుగానే నిద్ర లేచేస్తారన్న మాట. సర్కాడియన్ రీసెట్ అనేది శరీరం అలవాటు పడిన నిద్రా చక్రాన్ని మార్చడమని అర్థం. ఈ సర్కాడియన్ రిథమ్ మీద కాంతి, ఉష్ణోగ్రత వంటి రకరకాల కారణాలు ప్రభావం చూపుతాయి.

ప్రస్తుతం మన చుట్టూ పరిసరాల్లో అంతులేనంత ఆర్టిఫిషియల్ లైట్ ఉంది. ఆరుబయట సమయం గడపడం అంటే ఈ ఆర్టిఫిషియల్ లైట్ కి దూరంగా ఉండడం అని అర్థం. ఇంట్లో బెడ్ రూమ్ లో ఒక్కరే పడుకుంటారు. లేదా ఇద్దరుంటారు. అందులో ఒకరు నిద్ర పోవడమో లేక ఎవరి ఫోన్లు వారు చూస్తుండటమో చేస్తుంటారు. ఇలా కాకుండా ఆరుబయట బృందంగా అప్పుడప్పుడు పడుకుంటే కబుర్లలో సమయం గడుస్తుంది. తెలియకుండానే కన్నుమలిగి ప్రయత్నం లేకుండానే నిద్ర పట్టేస్తుంది. ఇది మనస్సు, శరీరం రెండూ రెజువనేట్ అయ్యేందుకు ఒక మంచి అవకాశమని అద్యయనాలు చెబుతున్నాయి.

ఒత్తిడి లేని జీవితాలు ఈ రోజుల్లో అంత సులభం కాదు. రోజులో దాదాపుగా 8,10 గంటల పాటు తీవ్రమైన ఒత్తిడిలోనే సగం జనాభా బతికేస్తున్నారు. ఇది నాడీవ్యవస్థ మీద, మెదడు పనితీరు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అనుక్షణం ఏదో ఒక యంత్ర శబ్దంలోనే సమయం గడుపుతున్నాం మనం. అలాకాకుండా ప్రకృతిలోని సహజమైన శబ్దాల నడుమ, బహిరంగ ప్రదేశాల్లో గడిపినపుడు మన శరీరంలో కార్టిసాల్ స్థాయి గణనీయంగా తగ్గడాన్ని గమనించారట. జర్నల్ ఎన్విరాన్మెంట్ అండ్ బిహేవియర్ లో చెట్లను చూస్తే ఒత్తిడి తగ్గడాన్ని గుర్తించినట్లు ఒక అధ్యయన ఫలితాలుగా ప్రచురించారు.

అర్ధరాత్రి వీచే చల్లని గాలిని ఏ ఏసి గాలితోనూ పోల్చలేము. ఇలా ఆరుబయట గడిపే సమయం చాలా మంచిదని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని పరిశోధనలు పునరుద్ఘాటిసత్తున్నాయి. అందుకే వేసవిలో ఒక వారం పాటు అలా ఊరెళ్లి ఆరుబయట పడుకోవడం బెటర్. లేదంటే క్యాంపింగ్ చేసుకోవచ్చు కూడాను.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## అనంత ప్రభ సినిమా

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com